


అక్టోబర్ 4 నుంచి

శ్రీవారి సాలకట్ల బ్రహ్మోత్సవాలు

ప్రజాశక్తి-తిరుమల: తిరుమల శ్రీవారి ఆలయంలో అక్టోబర్ 4 నుంచి 12వ తేదీ వరకు నవాహ్నిక సాలకట్ల బ్రహ్మోత్సవాలను వైభవంగా నిర్వహించనున్నట్లు టీటీడీ సోమవారం ఓ ప్రకటనలో పేర్కొంది. అక్టోబర్ 3వ తేదీ సాయంత్రం అంకురార్పణతో ఈ ఉత్సవాలు ప్రారంభం కానున్నాయి. బ్రహ్మోత్సవాల్లో ప్రతి రోజు ఉదయం 8 నుంచి 10 గంటల వరకు, సాయంత్రం 7గంటల నుంచి 9గంటల వరకు వాహనసేవలు ఉంటాయి.

వాహన సేవల ఇలా..

- 4న సాయంత్రం ధ్వజారోహణం, రాత్రి పెద్ద శేష వాహనం
- 5న ఉదయం చిన్న శేష వాహనం, మధ్యాహ్నం స్నపనం, రాత్రి హంస వాహనం
- 6న ఉదయం సింహ వాహనం, మధ్యాహ్నం స్నపనం, రాత్రి ముత్యపు పందిరి వాహనం
- 7న ఉదయం కల్పవృక్షం వాహనం, మధ్యాహ్నం స్నపనం, సర్వ భూపాల వాహనం
- 8న ఉదయం మోహినీ అవతారం, సాయంత్రం నుంచి రాత్రి వరకు గరుడ వాహనం
- 9న ఉదయం హనుమంత వాహనం, సాయంత్రం స్వర్ణ రథం, రాత్రి గజ వాహనం
- 10న ఉదయం సూర్యప్రభ వాహనం, రాత్రి చంద్రప్రభ వాహనం
- 11న ఉదయం రథోత్సవం, రాత్రి అశ్వ వాహనం
- 12న ఉదయం చక్రస్నానం, రాత్రి ధ్వాజావరోహణం

శ్రీసిటీలో ఉపాధి మేటి

- 15వేల మందికి ఉపాధి అవకాశాలు
- రూ.1213 కోట్ల పెట్టుబడికి ఒప్పందాలు
- ఫైర్‌స్టేషన్ ప్రారంభం, పోలీసు స్టేషనకు శంకుస్థాపన
- కంపెనీల సిఇఒలతో సిఎం చంద్రబాబు భేటీ

ప్రజాశక్తి - పిచ్చాటూరు, సత్యవేడు: తక్కువ ఖర్చుతో ఉత్పత్తుల వేదికగా శ్రీసిటీ అత్యుత్తమ ఎకనామిక్ జోన్‌గా ప్రతిష్టించడమే తమ లక్ష్యమని సిఎం చంద్రబాబునాయుడు అన్నారు. పలు ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు చేసిన ముఖ్యమంత్రి రూ.1213కోట్ల పెట్టుబడి పెట్టేలా ఐదు కంపెనీలతో ఒప్పందాలు చేసుకున్నారు. మరో 15వేల 280 మందికి ఉపాధి అవకాశాలు లభిస్తాయన్నారు. శ్రీసిటీ చిరకాల వాంఛ అయిన ఫైర్‌స్టేషన్‌ను ప్రారంభించి, పోలీస్ స్టేషన్‌కు శంకుస్థాపన చేశారు. అనంతరం శ్రీసిటీ బిజినెస్ సెంటర్‌లో పలు కంపెనీల సిఇఒలతో సిఎం చంద్రబాబు సమావేశం అయ్యారు. ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ నుంచి స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ వైపు గా పారిశ్రామికరంగం పరిశ్రమల అవసరం ఉందని అన్నారు. శ్రీసిటీలో కేవలం ఎకరాల్లో పారిశ్రామిక జోన్లు ఏర్పాటయ్యాయని, 220 కంపెనీల ఏర్పాటుకు అవకాశం ఉందన్నారు. సెజ్, డొమెస్టిక్ జోన్, ఫ్రీ ట్రేడ్ జోన్ ఇక్కడ ఏర్పాటయ్యాయి. ఆటోమేటివ్, ఎలక్ట్రానిక్స్, ఎఫ్‌ఎంసిజి, ఫుడ్ ప్రాసెసింగ్ పరిశ్రమలు వచ్చాయి. శ్రీసిటీలో 4.5 బిలియన్ డాలర్ల పెట్టుబడులు సాధించడం, 4 బిలియన్ డాలర్ల ఎగుమతులు సాధించడం గొప్ప విషయం అన్నారు. శ్రీసిటీని అత్యంత అనుకూల నివాసయోగ్య ప్రాంతంగా మారుస్తాం అన్నారు. పచ్చదనం కోసం వంద శాతం వర్షం నీటి సంరక్షణ చర్యలు చేపడతామన్నారు.

ముఖ్యమంత్రికి ఘన స్వాగతం

శ్రీసిటీ పర్యటనకు విచ్చేసిన ముఖ్యమంత్రికి అడుగడుగునా ఘన స్వాగతం లభించింది. ఉదయం 12 గంటలకు శ్రీసిటీ హెలిపాడ్ వద్ద కలెక్టర్ వెంకటేశ్వర్, శ్రీసిటీ చైర్మన్ శ్రీనిరాజు, శ్రీసిటీ ఎండీ డాక్టర్ రవీంద్ర సన్నారెడ్డి పుష్ప గుచ్ఛాలతో స్వాగతం పలికారు. అక్కడ నుంచి బిజినెస్ సెంటర్ చేరుకున్న సీఎంకు పూర్ణకుంభం, మేళతాళాలతో ఆహ్వానం పలికారు. పరిశ్రమల శాఖ సెక్రటరీ యువరాజ్, చెరుకూరి శ్రీధర్ డైరెక్టర్ ఇండస్ట్రీస్, ఏపిఐఐసి విసి, ఎండి అభిషిక్త కిషోర్, తిరుపతి జిల్లా కలెక్టర్ డా.ఎస్.వెంకటేశ్వర్, డిఐజి షిమోషి బాజ్ పాయ్, ఎస్.పి సుబ్బారాయుడు, జాయింట్ కలెక్టర్ శుభం బన్సల్, సత్యవేడు ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం, సూళ్లూరుపేట ఎమ్మెల్యే నెలవల విజయశ్రీ, మాజీ ఎమ్మెల్యేలు నెలవల సుబ్రమణ్యం, పరసారత్నం, వెలగపల్లి వరప్రసాద్, హేమలత, ఎస్ సి వి నాయుడు తదితరులు ముఖ్యమంత్రికి స్వాగతం పలికిన వారిలో ఉన్నారు.

సిఎం పర్యటన హైలైట్స్

- మధ్యాహ్నం 12.05 గంటలకు రేణిగుంట విమానాశ్రయానికి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు చేరుకున్నారు. 12.21 గంటలకు శ్రీసిటీ హెలిప్యాడ్‌కు బయల్దేరారు. 12.43 గంటలకు శ్రీసిటీ హెలిప్యాడ్‌కు చేరుకున్నారు.
- రేణిగుంట విమానాశ్రయంలో కమిషనర్ మౌర్య, డిఆర్‌ఒ పెంచలకిషోర్, తిరుపతి, చంద్రగిరి, శ్రీకాళహస్తి, పుత్తూరు, నగరి, గూడూరు ఎంఎల్‌ఏలు ఆరణి శ్రీనివాసులు, పులివర్తి నాని, బొజ్జల సుధీర్‌రెడ్డి, మురళి, భానుప్రకాష్, పాశం సునీల్‌కుమార్, ప్రోటోకాల్ డిప్యూటీ కలెక్టర్ చంద్రశేఖర్‌నాయుడు స్వాగతం పలికారు.
- శ్రీసిటీ పారిశ్రామికవాడలో 1570 కోట్ల పెట్టుబడితో 8480 మంది యువతకు ప్రత్యక్షంగా, పరోక్షంగా ఉపాధి కల్పన దిశగా 16 పరిశ్రమలను ప్రారంభించారు. రూ.900 కోట్ల పెట్టుబడితో 2740 మంది యువతకు ప్రత్యక్షంగా, పరోక్షంగా ఉపాధి కల్పించే విధంగా 8 పరిశ్రమలకు శంకుస్థాపన చేశారు.


చంద్రబాబుకు రాఖీ కట్టిన హోంమంత్రి

ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుకు హోంమంత్రి వంగలపూడి అనిత రాఖీ కట్టారు. మాజీ ఎంఎల్‌ఎ సుగుణమ్మ సైతం రాఖీ కట్టి సోదరభావాన్ని వెలిబుచ్చారు.


పారిశ్రామిక వేత్తల సమావేశంలో మాట్లాడుతున్న సీఎం చంద్రబాబు




సీఎంకి స్వాగతం పలుకుతున్న కలెక్టర్


జ్యోతి ప్రజ్వలన చేస్తున్న సీఎం

జీవనోపాధుల సర్వే పరిశీలన



ప్రజాశక్తి-తిరుపతి టౌన్: తిరుపతి నగర పాలక సంస్థ పరిధిలో మెప్మా ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న జీవనోపాధుల సర్వేను కమిషనర్ ఎన్.మౌర్య పరిశీలించారు. సోమవారం నగరంలోని దాసరిమటంలో జరుగుతున్న సర్వేను పరిశీలించి మెప్మా అధికారుల వద్ద వివరాలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ సంఘంలో ఉన్న ప్రతి మహిళ కుటుంబ వివరాలు నమోదు చేయాలని అన్నారు. వారి ఆర్థిక స్థితిగతులు తెలుసుకుని వారికి జీవనోపాధి కల్పించి, ఆర్థికంగా అభివృద్ధి చేయడమే ఈ సర్వే ఉద్దేశ్యమని తెలిపారు. అంతకముందు రామాపురం వద్ద బయో మైనింగ్ ప్లాంట్‌ను ఇంజినీరింగ్ అధికారులతో కలసి పరిశీలించారు. బైరాగిపట్టెడలో జరుగుతున్న డ్రింకింగ్ వాటర్ ఫ్రమ్ ట్యాప్ సర్వేను రెవెన్యూ అధికారులతో కలసి పరిశీలించారు. ప్రతి ఇంటికి సురక్షితమైన తాగునీరు అందించాలనే ఉద్దేశ్యంతో ఈ సర్వే నిర్వహిస్తున్నామని అన్నారు. అమెనిటి, అడ్మిన్ సెక్రటరీలు కలసి ఈ సర్వేను పక్కగా నిర్వహించాలన్నారు. ఇందులో ఎటువంటి పొరపాట్లకు తావులేకుండా సర్వే చేయాలని ఆదేశించారు. కార్యక్రమాల్లో డిప్యూటీ కమిషనర్ అమరయ్య, సూపరింటెండెంట్ ఇంజినీర్ మోహన్, మెప్మ పిడి రాధమ్మ, డిఈలు విజయకుమార్ రెడ్డి, మహేష్, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ అన్వేష్ రెడ్డి, ఆర్ఓ సేతుమాధవ్, సిఎంఎం కృష్ణవేణి, శానిటరీ సూపర్ వైజర్ చెంచయ్య, తదితరులు ఉన్నారు.

పెండింగ్ సమస్యలు పరిష్కరించాలి

- కార్పొరేషన్ కార్యాలయం ఎదుట కార్పొరేటర్ నరసింహాచారి ధర్నా



ప్రజాశక్తి-తిరుపతి టౌన్: పెండింగ్ సమస్యలు పరిష్కరించాలని, పలు విషయాలను అధికారుల దృష్టికి తీసుకొచ్చినా ఫలితం లేకుండా పోయిందని కార్పొరేటర్ నరసింహచారి అసహనం వ్యక్తం చేశారు. తక్షణ అధికారులు స్పందించి చర్యలు చేపట్టాలని సోమవారం తిరుపతి మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయం ఎదుట బైఠాయించి ధర్నా చేపట్టారు. గడిచిన మూడేళ్ల నుంచి విడియో కాన్ఫరెన్స్, సమీక్ష సమావేశాలకు స్నాక్స్ పేరుతో రూ.3కోట్లు బిల్లు డ్రా చేశారని, విచారణ జరిపి బాధ్యులపై చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా నరసింహ చారి మాట్లాడుతూ రాయల్ చెరువు రోడ్డులో అప్పర్ బ్రిడ్జి నిర్మాణం చేపట్టాలని కోరారు. స్విమ్స్, రుయా, బర్డ్ ఆసుపత్రుల నుంచి అండర్ డ్రైనేజీ నీళ్ళు మంచినీళ్లకుంటలో కలుస్తుండం వల్ల పరిసరాల్లో బోర్లలో మురికి నీరు వస్తున్నాయని, దీంతో అక్కడి ప్రజలకు వ్యాధుల బారిన పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కస్తూరిబాయ్ వీధి, పల్లె వీధుల్లో రెండు ఏళ్లుగా సిమెంటు రోడ్డు ఏర్పాటు చేయాలని సంబంధిత అధికారులను కోరినా ఫలితం లేకపోయిందన్నారు. పలు సమస్యలపై కౌన్సిల్ సమావేశంలోనూ, సమీక్షల్లో ప్రత్యేకించి అధికారులకు విన్నవించినా అధికారుల నుంచి ఎటువంటి చర్యలు లేకపోవడం బాధాకరమన్నారు. సమస్యల పరిష్కారానికి స్పష్టమైన హామీ వచ్చేంత వరకూ తమ ఆందోళన కొనసాగుతుందని తేల్చిచెప్పారు. అనంతరం కార్పొరేటర్ ధర్నా వద్దకు వచ్చిన అధికారులు సమస్యలు పరిష్కారానికి చర్యలు చేపడతామని హామీ ఇవ్వడంతో ధర్నా విరమించారు.

శ్రీవారి ఆర్జితసేవా టికెట్ల ఆన్‌లైన్ కోటా విడుదల

ప్రజాశక్తి తిరుమల: తిరుమల శ్రీవారి ఆర్జిత సేవా టికెట్లకు సంబంధించిన నవంబరు నెల కోటాను సోమవారం ఉదయం 10గంటలకు టీటీడీ ఆన్‌లైన్‌లో విడుదల చేశారు. ఈ సేవాటికెట్ల ఎలక్ట్రానిక్ డిప్ కోసం ఆగష్టు 21 ఉదయం 10 గంటల వరకు ఆన్‌లైన్‌లో నమోదు చేసుకోవచ్చు. ఈ టికెట్లు పొందిన వారు ఆగష్టు 21 నుండి 23వ తేదీ మధ్యాహ్నం 12 గంటల లోపు సొమ్ము చెల్లించిన వారికి లక్కీడిప్‌లో టికెట్లు పొందాలి. కల్యాణోత్సవం, ఊంజల్ సేవ, ఆర్జిత బ్రహ్మోత్సవం, సహస్రదీపాలంకార సేవా టికెట్లను ఆన్ లైన్ డిప్ సిస్టం లో ఉంచారు.

రాష్ట్రంలో తొలి హెచ్‌టి స్మార్ట్ మీటర్ ఏర్పాటు

-ఎపిఎస్‌పిడిసిఎల్ సిఎండి కె.సంతోష రావు



ప్రజాశక్తి-తిరుపతి సిటీ: రాష్ట్రంలో ప్రభుత్వ హెచ్‌టి సర్వీసుకు తొలి స్మార్ట్ మీటర్‌ను ఏర్పాటు చేసినట్లు ఎపిఎస్‌పిడిసిఎల్ చైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ కె.సంతోష రావు సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వ కార్యాలయాల హెచ్‌టి సర్వీసులకు స్మార్ట్ మీటర్ల ఏర్పాటు ప్రక్రియలో భాగంగా ఆంధ్రప్రదేశ్ దక్షిణ ప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ(ఎపిఎస్పిడిసిఎల్) పరిధిలో ఈనెల 4వ తేదీన తిరుపతిలో తొలి స్మార్ట్ మీటర్‌ను ఏర్పాటు చేశామని, దాని పనితీరు బాగుందని తెలిపారు. అదేవిధంగా రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వ కార్యాలయాల విద్యుత్ సర్వీసులకు స్మార్ట్ మీటర్లను ఏర్పాటు చేయాలనే ప్రభుత్వ ఆశయాలకు అనుగుణంగా ఎపిఎస్పిడిసిఎల్ పరిధిలో అన్నమయ్య జిల్లా, రైల్వే కోడూరులోని మండల విద్యాశాఖాధికారి కార్యాలయంలో సోమవారం స్మార్ట్ మీటర్‌ను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. సంస్థ పరిధిలోని ప్రభుత్వ హెచ్‌టి సర్వీసులకు, అదేవిధంగా అన్ని ప్రభుత్వ కార్యాలయాల విద్యుత్ సర్వీసులకు స్మార్ట్ మీటర్ల ఏర్పాటు ప్రక్రియను వేగవంతం చేస్తామని ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

పిటిసి ప్రిన్సిపల్‌గా సుబ్రహ్మణ్యం బాధ్యతలు



ప్రజాశక్తి-రామచంద్రాపురం(చంద్రగిరి): మండలంలోని కళ్యాణి డ్యాం వద్దనున్న ఆంధ్రప్రదేశ్ పోలీస్ ట్రైనింగ్ కళాశాల ప్రిన్సి పల్‌గా కె.సుబ్రహ్మణ్యం సోమవారం బాధ్యతలు స్వీకరిం చారు. కుప్పంకి చెందిన ఈయన ఉమ్మడి ఏపీ సీఎం చంద్ర బాబుకి సెక్యూరిటీ ఆఫీసర్‌గా, ఎస్కార్ట్ ఇన్‌ఛార్జ్‌గా వ్యవహ రించారు. ఆపా డిప్యూటీ డైరెక్టర్గా పనిచేశారు. పోలీస్ ట్రైని ంగ్ కళాశాల ప్రిన్సిపల్‌గా బాధ్యతలు చేపట్టిన కే.సుబ్రహ్మ ణ్యంకు డీఎస్పీ శ్యామసుందరం, కళాశాల సిబ్బంది, శిక్షణ పొం దుతున్న పోలీసులు శుభాభినందనలు తెలిపారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నూతన చట్టాలపై పోలీసులకు సమర్థవంతంగా శిక్షణ ఇచ్చి సమర్థవంతంగా అమలు పరిచేందుకు కృషి చేస్తానన్నారు.

విద్యార్థులకు నగదు బహుమతి



ప్రజాశక్తి-శ్రీకాళహస్తి: ఎమ్మెల్యే బొజ్జల వెంకటసుధీర్ రెడ్డి విద్యార్థులకు నగదు బహుమతి అందచేసి తన దాతృత్వం చాటుకున్నారు. శ్రీకాళహస్తిలోని సరస్వతీ బాయి పురపాలక సంఘం పాఠశాలలో గత విద్యా సంవత్సరంలో పదవ తరగతిలో ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థులకు సోమవారం టీడీపీ నేతల ద్వారా నగదు బహుమతి అందించారు. కె.లక్ష్మీప్రియకు మొదటి బహుమతిగా రూ.20వేలు, సి.నవ్యకు రూ.10వేలు, డి.జస్మికకు రూ.10వేలు, ఏ.చేతన్‌కు రూ.10వేలు వంతున ప్రోత్సాహక బహుమతులు అందించారు. కార్యక్రమంలో ఎంఈవో బాలయ్య, టీడీపీ పట్టణ అధ్యక్షులు విజయకుమార్, పాఠశాల హెచ్‌ఎం బృంద, విద్యా కమిటీ వైస్ చైర్ పర్సన్ సుధారాణి, యూనిట్ ఇంచార్జ్ సుబ్రహ్మణ్యం, నింద్ర సుధాకర్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

అన్నాచెల్లెళ్ల అనుబంధానికి ప్రతీక రాఖీ

ప్రజాశక్తి-గూడూరు టౌన్: రక్షాబంధన్ వేడుకలు ఘనంగా జరిగాయి. వివిధ పాఠశాలలు, కళాశాలల్లో చదువుతున్న పిల్లలు సోదర ప్రేమ, కృతజ్ఞత తెలియచేస్తూ ప్రత్యేక ప్రదర్శనలు నిర్వహించారు. రాఖీ పౌర్ణమి సందర్భంగా పట్టణంలోని ఎమ్మెల్యే నివాసంలో ఎమ్మెల్యే పాశిం సునీల్ కుమార్‌కి బ్రహ్మకుమారిలు రాఖీ కట్టారు. రక్షాబంధన్ విశిష్టతను వివరించారు. కార్యక్రమంలో సిస్టర్ వాణి, సులోచనమ్మ, శైలజ, మస్తాన్ నాయుడు, గురునాధం, శ్రీనివాసులరెడ్డి, రామచంద్రయ్య దీపిక మేఘన, చారులత, సంగీత, మధుమిత తదితరులు పాల్గొన్నారు.

తిరుపతి టౌన్: తిరుపతి మహతి రోడ్డులో శ్రీరామచంద్ర పుష్కరిణి వద్ద సోమవారం ఎమ్మెల్యే అరణి శ్రీనివాసులు మహిళా వాకర్స్ రాఖీ కట్టి శుభాకాంక్షలు తెలిపారు. ఎమ్మెల్యేకి స్వీట్స్ తినిపించి ఆరోగ్యంగా కలిగి మరింతగా ప్రజాసేవ చేయాలని కోరారు. కార్యక్రమంలో జనసేన నాయకులు ఆర్కాట్ కృష్ణప్రసాద్, కార్పొరేటర్ రేవతి, పొన్నాల చంద్ర, బెల్లంకొండ సురేష్, టిడిపి నాయకులు మునిరామయ్య, దినకర్, బలరామకృష్ణ, భాగ్యమ్మ, లక్ష్మమ్మ, సరస్వతి పాల్గొన్నారు.

పుత్తూరు టౌన్: పట్టణంలోని స్థానిక పుత్తూరు స్కౌట్స్ అండ్ గైడ్స్ సోమవారం విద్యార్థులు రక్షాబంధన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో విద్యార్థులు స్కౌట్ మాస్టర్, జిల్లా ఆర్గనైజింగ్ కమిషనర్ ఏ.వెంకటేశ్వర్లుకి రక్షాబంధన్ కట్టి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో రేంజర్ లీడర్ భువనేశ్వరి, దీపిక మేఘన, చారులత, సంగీత, మధుమిత తదితరులు పాల్గొన్నారు.

తిరుపతి సిటీ: మీకు మేమున్నామంటూ భరోసా ఇస్తూ, రక్షణగా నిలబడాలని కోరుతూ మహిళ వైద్యులు, సీనియర్ వైద్యులకు రాఖీ కట్టారు. స్థానిక స్విమ్స్ ఆస్పత్రి, ఎస్ పిఎంసి అనుబంధ ఆసుపత్రిలోని వివిధ విభాగాల అధిపతులు, ప్రొఫెసర్లు, అసిసోయట్ ప్రొఫెసర్లు అసిస్టెంట్ ప్రొఫెసర్లు, సీనియర్ వైద్యులకు రాఖీ కట్టి, తమకు రక్షణగా నిలవాలని కోరారు. కార్యక్రమంలో డాక్టర్ ధీరజ్, డాక్టర్ రాజు, డాక్టర్ ప్రశాంత్, మహిళా వైద్యులు, వైద్య విద్యార్థులు పాల్గొన్నారు.

డక్కిలి: అన్నా చెల్లెళ్ల అనుబంధానికి ప్రతీక అయిన రాఖీ పౌర్ణమి వేడుకలు సోమవారం మండలంలో ఘనంగా జరిగాయి. పుట్టింటి నుంచి మెట్టినింటికి వెళ్లిన చెల్లెళ్లు అన్నలకు, తమ్ముళ్లకు రాఖీలు కట్టి ఈ బంధం జన్మజన్మలు కొనసాగాలని ఆశీర్వాదం పొందారు. వెంకటగిరి పట్టణంలో వివిధ పాఠశాలలు, కళాశాలల విద్యార్థులకు రాఖీలు కట్టి తిలకం దిద్ది మిఠాయిలను ఇచ్చి రాఖీ వేడుకలను జరుపుకున్నారు. చిన్నారులు కూడా ఒక రికొక్కరు రాఖీని కట్టుకొని తమ అనుబంధాన్ని చాటారు. మండలంలోని చెంచమ్మతల్లిఆలయంలో రాఖీపౌర్ణమి సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు.


గూడూరులో


తిరుపతి ఎమ్మెల్యే ఆరణి


తిరుపతిలో వైద్యులు

వైభవంగా శ్రావణ పౌర్ణమి గరుడసేవ



ప్రజాశక్తి-తిరుమల: తిరుమలలో సోమవారం రాత్రి శ్రావణ పౌర్ణమి గరుడ సేవ వైభవంగా జరిగింది. రాత్రి 7గంటలకు సర్వాలంకార భూషితుడైన శ్రీమలయప్ప స్వామివారు గరుడునిపై ఆలయ మాడ వీధుల్లో విహరిస్తూ భక్తులను కటాక్షించారు. కార్యక్రమంలో తిరుమల పెద్ద జీయర్ స్వామి, చిన్న జీయర్ స్వామి, అదనపు ఈవో సిహెచ్ వెంకయ్య చౌదరి, ఆలయ డిప్యూటీ ఈవో లోకనాథం పాల్గొన్నారు.

హత్యాచార దోషులను ఉరితీయాలి

- కలకత్తా ఘటనపై భారీ ఎత్తున ర్యాలీలు

ప్రజాశక్తి-శ్రీకాళహస్తి: కలకత్తా జూనియర్ డాక్టర్ ఉదంతంలో దోషులను బహిరంగంగా ఉరితీయాలని మహిళా, విద్యార్థి, హ్యూమన్ రైట్స్ సంఘాలు డిమాండ్ చేశాయి. జూనియర్ డాక్టర్‌పై అత్యాచారం, హత్య ఘటనపై కేంద్రం తక్షణమే చర్యలు తీసుకోవాలంటూ సోమవారం పట్టణంలోని మాడవీధుల్లో ఉమెన్స్ టైలర్స్ అసోసియేషన్, అఖిల భారత విద్యార్థి బ్లాక్, హ్యూమన్ రైట్స్ ఆధ్వర్యంలో భారీ నిరసన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా అఖిల భారత విద్యార్థి బ్లాక్ రాష్ట్ర అధ్యక్షులు వి.వి.యస్ చైతన్య మాట్లాడుతూ కలకత్తాలో జూనియర్ డాక్టర్‌పై జరిగిన దాడి చాల బాధాకరం అని ఆవేదన వ్యక్తం చేశారు. చిన్న పిల్లల నుంచి పెద్ద వారి వరకు మహిళలకు ఇంటా బయట రక్షణ లేదనీ, ఇందుకు నంద్యాల జిల్లా ముచ్చుమర్రిలో మైనర్ బాలికపై అత్యాచారఘటన ఉదాహరణ అన్నారు. ఈ ఘటనలపై కేంద్రం కలగజేసుకొని దోషులను బహిరంగంగా ఉరి తీయాలని డిమాండ్ చేశారు. ఉమెన్స్ టైలర్స్ అసోసియేషన్ నాయకులు హిమ, అనూష, రేవతి, చంద్రకళ భార్గవి తదితరులు పాల్గొన్నారు.

పిచ్చాటూరు: కలకత్తాలో డాక్టర్‌పై జరిగిన హత్యాచార ఘటనలో దోషులను కఠినంగా శిక్షించాలని జేబీఆర్ పాఠశాల, కళాశాల సంస్థల అధినేత జేబిఆర్ డాక్టర్ మునిరత్నం ఆధ్వర్యంలో విద్యార్థులు మండల కేంద్రంలో కొవ్వొత్తులు, నల్లటి రిబ్బన్‌లతో భారీ ర్యాలీ చేపట్టారు.

గూడూరు టౌన్: కలకత్తా వైద్యురాలి ఘటనపై గూడూరు ఆదిశంకర పాఠశాల ప్రిన్సిపల్ రూపవతి ఆధ్వర్యంలో పట్టణంలోని టవర్ క్లాక్ వద్ద నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. అదేవిధంగా పట్టణంలోని డిఆర్‌డబ్ల్యు మహిళా కళాశాల వద్ద ఎస్‌ఎఫ్‌ఐ, ఏఐఎస్‌ఎఫ్ ఆధ్వర్యంలో కొవ్వొత్తులతో నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. దోషులను కఠినంగా శిక్షించాలని ఎస్‌ఎఫ్‌ఐ నాయకులు శ్రీనివాసులు డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఏఐఎస్‌ఎఫ్ నాయకులు సునీల్, శశి తదితరులు పాల్గొన్నారు.

పుత్తూరు టౌన్: కలకత్తాలో డాక్టర్‌పై హత్యాచారం చేసిన వారిని కఠినంగా శిక్షించాలని పుత్తూరులో ఎస్ఆర్‌ఎస్ ప్రభుత్వం కళాశాల ఆవరణంలో సోమవారం విద్యార్థులతో ఏఐఎస్‌ఎఫ్ ఆధ్వర్యంలో కొవ్వొత్తులతో ర్యాలీ చేపట్టారు.

రామచంద్రాపురం(చంద్రగిరి): కలకత్తాలోని ఆర్‌జికార్ ఆస్పత్రిలో జరిగిన దుశ్చర్యకు నిరసనగా చంద్రగిరి మండల విద్యాశాఖ ఆధ్వర్యంలో సోమవారం మండల విద్యాశాఖ అధికారులు, ఉపాధ్యాయులు, విద్యాశాఖ సిబ్బంది కొవ్వొత్తులతో చంద్రగిరి టవర్ క్లాక్ వద్ద నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఎంఈవో లలిత కుమారి మాట్లాడుతూ ఇటువంటి అఘాయిత్యాలు చేసిన వారిపైన కఠిన శిక్షలు పడేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు.

సూళ్లూరుపేట: కలకత్తాలో అత్యాచారానికి గురైన డాక్టర్ మౌమిత ఘటనను తీవ్రంగా నిరసిస్తూ సూళ్లూరుపేటలో యుటిఎఫ్ జనవిజ్ఞాన వేదిక, సిఐటియు ఆధ్వర్యంలో కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. సోమవారం సాయంత్రం స్థానిక ఆర్టీసీ బస్టాండ్ దగ్గర అంబేద్కర్ విగ్రహం వద్ద నుంచి ర్యాలీ జరిగింది. ఘటనకు కారకులు ఎంతటి వారైనా కఠినంగా శిక్షించాలని కోరారు. కార్యక్రమంలో యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు జేజే రాజశేఖర్, కార్యదర్శి ప్రభాకర్, కేఎంఎస్ సునీల, ఎస్.బాబు, సిఐటియు నాయకులు చంద్రశేఖర్, కె.లక్ష్మయ్య, రమణయ్య, సుధాకర్ రావు, సాంబశివయ్య, సుబ్బారావు, జనవిజ్ఞాన వేదిక నాయకులు రాజేష్, రామ్మూర్తి, మస్తాన్ తదితరులు పాల్గొన్నారు.


సూళ్లూరుపేటలో



పిచ్చాటూరులో



గూడూరులో

మహిళలపై దాడులను అరికట్టాలి: ఐద్వా

ప్రజాశక్తి-తిరుపతి టౌన్, తిరుపతి సిటీ: కలకత్తాలోని జూనియర్ డాక్టర్‌పై జరిగిన దాడిని నిరసిస్తూ తిరుపతి వేమన విజ్ఞాన కేంద్రంలో ఐద్వా నగర కార్యదర్శి యం.జయంతి ఆధ్వర్యంలో రౌండ్ టేబుల్ సమావేశాన్ని నిర్వహించారు. ఐద్వా జిల్లా కార్యదర్శి పి.సాయి లక్ష్మి మాట్లాడుతూ దేశంలో రోజు రోజుకీ మహిళలపై దాడులు పెరుగుతున్నాయని, ఎన్ని చట్టాలు చేసినా దాడులను అదుపు చేయలేక పోతున్నారన్నారు. రాజకీయ నాయకుల అండదండలతో దోషులు తప్పించుకుంటున్నారని అన్నారు. సీఐటీయూ జిల్లా కార్యదర్శి బాల సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ మహిళలపై జరుగుతున్న దాడులు ప్రతి ఏటా పెరుగుతున్నాయని నియంత్రించడంలో కేంద్ర ప్రభుత్వం విఫలం అయిందని పని ప్రదేశంలో ఉన్న ఇబ్బందులను కూడా గుర్తించడం లేదన్నారు. లైంగిక వేధింపులపై కమిటీలు పనిచేయడం లేదని తెలిపారు. శ్రామిక మహిళా నాయకులు ఆర్.లక్ష్మి, ఏపీ మహిళా సమాఖ్య నాయకులు మంజుల మాట్లాడుతూ ప్రభుత్వాలు బాధ్యత తీసుకుని మహిళలపై జరుగుతున్న దాడులను అరికట్టాలన్నారు. యువకులు మత్తుకు బానిస కావడం వలనే ఈ దాడులు అధికమవుతున్నాయని తెలిపారు. కలకత్తాలో జరిగిన జూనియర్ డాక్టర్ కుటుంబానికి న్యాయం జరగాలని లేనిపక్షంలో వివిధ రూపాల్లో పోరాటాలు కొనసాగిస్తామని తెలిపారు. ఎస్‌ఎఫ్‌ఐ జిల్లా కార్యదర్శి రవి, హరిత తదితరులు పాల్గొన్నారు.

కొవ్వొత్తుల ప్రదర్శన..

కలకత్తాలో జూనియర్ డాక్టర్‌పై జరిగిన హత్యాచార ఘటనను నిరసిస్తూ చెన్నారెడ్డి కాలనీ నుంచి మెడికల్ కళాశాల వరకు కొవ్వొత్తుల ప్రదర్శన చేపట్టారు. ఇందులో ఎస్‌ఎఫ్‌ఐ ఐద్వా యుటిఎఫ్ డివైఎఫ్‌ఐ జనవిజ్ఞాన వేదిక సంఘాల జిల్లా కార్యదర్శులు రవి, పి.సాయి, లక్ష్మి, ముత్యాల్ రెడ్డి, రెడ్డప్ప ప్రసంగించారు. వారు మాట్లాడుతూ కలకత్తాలో వైద్య విద్యార్థినిపై జరిగిన అత్యాచారం దేశం మొత్తం కూడా దిగ్భ్రాంతికి గురైందని, ఇలాంటి ఘటనలు మళ్ళీ పునరావృత్తం కాకుండా ప్రభుత్వం పని ప్రదేశాల్లో మహిళలకు రక్షణ కల్పించే చర్యలు చేపట్టాలని దోషులను కఠినంగా శిక్షించాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు ఎం.జయంతి, పద్మజ, నిర్మల, ఆర్.లక్ష్మి, బాలాజీ, కోమలమ్మ, రాజు తదితరులు పాల్గొన్నారు.



తిరుమలలో నకిలీ టికెట్ల పట్టివేత

ప్రజాశక్తి-తిరుమల: తిరుమలలో నకిలీ రూ.300 ప్రత్యేక దర్శన టికెట్లతో దర్శనానికి వెళుతున్న భక్తులను విజిలెన్స్ అధికారులు పట్టుకున్నారు. కలర్ జీరాక్స్‌తో వెళుతుండగా అడ్డుకున్నారు. చెన్నైకి చెందిన మోహన్ రాజ్, స్కానింగ్ ఉద్యోగి రుద్రసాగర్, పాత నేరస్తుడు అమృత యాదవ్‌లు కలిసి ఈ వ్యవహారానికి పాల్పడినట్లు పోలీసులు గుర్తించారు. 17వ తేదీన భక్తుల వద్ద నుంచి నాలుగు టికెట్లకు రూ.11వేలు తీసుకొని కలర్ జిరాక్స్‌లతో క్యూలోకి పంపినట్లు పోలీసుల విచారణలో తేలింది. కాగా వారిపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

సిఎంకు జూడాల వినతి



ప్రజాశక్తి-తిరుపతి టౌన్: జూడాల వినతి పత్రాన్ని ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు సీఎం చంద్రబాబుకు విన్నవించారు. శ్రీసిటీ పర్యటనకు విచ్చేసిన సీఎంను రేణిగుంట విమానాశ్రయంలో ఎమ్మెల్యే మర్యాదపూర్వకంగా కలిశారు. రుయాసుపత్రిలో స్ట్రీట్ లైట్స్, సెక్యూరిటీ పెంచాలని, మౌలిక వసతులు కల్పించాలని జూడాలు సీఎంని కోరారు. వారి వినతి పత్రాన్ని సిఎంకు చేర్చిన ఎమ్మెల్యేకి జూడాలు కృతజ్ఞతలు తెలిపారు.

ప్రతిభ చాటిన సత్యవేడు విద్యార్థి



ప్రజాశక్తి- సత్యవేడు: అనంతపురం కేంద్ర విశ్వవిద్యాలయ ప్రవేశ పరీక్షల్లో సత్యవేడుకు చెందిన డిగ్రీ విద్యార్థి ప్రతిభ చాటింది. సత్యవేడు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో బీఏ పూర్తి చేసుకున్న విద్యార్థి టి.పూజ అనంతపురం కేంద్ర విశ్వవిద్యాలయంకి ప్రవేశ పరీక్ష రాశారు. కాగా ఎమ్మెస్సీ ఎకనామిక్స్‌కి ఎంపికైయ్యారు. దీంతో కళాశాల ప్రిన్సిపల్ ఆనంద్‌రెడ్డి, వైస్ ప్రిన్సిపల్ శామ్యూల్ అరవింత్ విద్యార్థి పూజను అభినందించారు.

గూడూరు రూరల్ సిఐ బాధ్యతలు



ప్రజాశక్తి-గూడూరు టౌన్: రూరల్ సీఐగా కిషోర్ బాబు సోమవారం సర్కిల్ కార్యాలయం లో బాధ్యతలు చేపట్టారు. ఇటీవల జరిగిన సాధారణ బదిలీల్లో సీఐడీ సిఐడి హెడ్ క్వార్టర్స్ నుంచి గూడూరు రూరల్ సర్కిల్‌కు బదిలీపై వచ్చారు. బాధ్యతలు స్వీకరించిన అనంతరం సిఐ మాట్లాడుతూ శాంతి భద్రతల పరిరక్షణకు కృషి చేస్తానన్నారు. అసాంఘిక కార్యకలాపాలపై ఉక్కుపాదం మోపుతానని స్పష్టం చేశారు.

'ప్రతి విద్యార్థి విజ్ఞానంతో విజేతగా ఎదగాలి'

ప్రజాశక్తి-తిరుపతి డెస్క్: ప్రతి విద్యార్థి విజ్ఞానంతో విజేతగా ఎదగాలని పాపానాయుడుపేట ప్రభుత్వ జూనియర్ కళాశాల ఇన్‌ఛార్జ్ ప్రిన్సిపల్ వెంకట సుబ్బమ్మ అన్నారు. సోమవారం సెట్విన్ సంస్థ ఆధ్వర్యంలో ఇంటర్ విద్యార్థులకు వ్యక్తిత్వ వికాస శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ మాట్లాడుతూ విజ్ఞానమే విద్యార్థులకు శక్తివంతమైన ఆయుధమని, అబ్దుల్ కలాం, సునీత విలియమ్స్, కల్పన చావ్లా వంటి వారు విజ్ఞానంతోనే ఎదిగారన్నారు. సెట్విన్ సంస్థ మేనేజర్ మోహన్ కుమార్ మాట్లాడుతూ శారీరక, మానసిక వికాసంలో ప్రతి విద్యార్థి శ్రద్ధ చూపాలన్నారు. కార్యక్రమంలో వ్యక్తిత్వ వికాస నిపుణుడు ఎస్ఎన్ రెడ్డి, అధ్యాపకులు ఉమా, రామాంజులు, వెంకట సురేష్, రాఘవరెడ్డి, శంకరప్ప, సువర్ణ, అమరేశ్వర రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

గూడూరును నెల్లూరులో కలపండి

- సీఎంకు ఎమ్మెల్యే వినతి



ప్రజాశక్తి-గూడూరు టౌన్: గూడూరు నియోజకవర్గాన్ని నెల్లూరు జిల్లాలో కలపాలని సీఎం చంద్రబాబుకు ఎమ్మెల్యే పాశిం సునీల్‌కుమార్ విన్నవించారు. సోమవారం శ్రీసిటీ పర్యటనకు విచ్చేసిన సీఎంను రేణిగుంట విమానాశ్రయంలో కలిసి పుష్పగుచ్ఛం అందించారు.

కైలాసనాధ కోనకు భద్రత పెంచండి

- హోం మంత్రికి ఎమ్మెల్యే వినతి



ప్రజాశక్తి-పిచ్చాటూరు: నారాయణవనం మండలంలో ప్రసిద్ధి చెందిన కైలాసనాధ కోనకు భద్రత కట్టుదిట్టం చేయాలని హోం మంత్రి అనితకు ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం వినతి పత్రం అందించారు. సోమవారం శ్రీసిటీ పర్యటనకు సీఎం చంద్రబాబు వస్తున్న సందర్భంగా హోం మంత్రి అనిత శ్రీసిటీకి విచ్చేశారు. వారాంతపు సెలవు రోజుల్లో పర్యాటకుల తాకిడి అధికంగా ఉండడంతో ప్రమాదాలు, అసాంఘిక కార్యకలాపాలు జరిగే అవకాశాలున్న నేపథ్యంలో పోలీస్ ఔట్ పోస్ట్ ఏర్పాటు చేయాల్సి ఉందని మంత్రికి ఎమ్మెల్యే వివరించారు. ఆ మేరకు మంత్రి నుంచి సానుకూల స్పందన వచ్చిందని ఎమ్మెల్యే తెలిపారు.

'పేదల విద్యాభివృద్ధికి దాతలు సహకరించాలి'

ప్రజాశక్తి-పుత్తూరు టౌన్: పేదలను ఉన్నత విద్యావంతులుగా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వాలు చేస్తున్న కృషికి తోడుగా దాతలు కూడా ముందుకు వచ్చి సహాయ సహకారాలు అందించాలని నాయకులు షణ్ముగ రెడ్డి అన్నారు. సోమవారం పట్టణంలోని రామకృష్ణాపురం ఎంపిపి స్కూల్‌లో 26మంది విద్యార్థులకు దాత కెకె రజినీకాంత్ సొంత నిధులతో నోట్ పుస్తకాలు పంపిణీ చేశారు. అనంతరం దాతను ఉపాధ్యాయులు ఘనంగా శాలువా కప్పి సన్మానించారు. కార్యక్రమంలో గుణవతి, హరి, విజయలక్ష్మి, సంతోష్, చొక్కలింగం రెడ్డి, నారాయణ, మహేష్, కైలాసం పాల్గొన్నారు.



ఫొటోగ్రఫీ ఓ సాహసోపేతమైనది: ఎమ్మెల్యే

- ప్రెస్‌క్లబ్‌లో ఘనంగా ఫొటోగ్రఫీ డే వేడుకలు

ప్రజాశక్తి-తిరుపతి(మంగళం): ఫోటో అంటే మధురమైన జ్ఞాపకం, చరిత్రలో గుర్తుండిపోయేలా ఒక సన్నివేశాన్ని నిక్షిప్తం చేయడానికి ఫోటోగ్రాఫర్ ఓ సాహసంతో కూడిన ప్రయత్నం చేస్తేనే సాధ్యమవుతుందని ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు అన్నారు. సోమవారం 185వ ప్రపంచ ఫోటోగ్రఫీ డేను ప్రెస్‌క్లబ్‌లో తిరుపతి జిల్లా ఫోటో జర్నలిస్టు అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గతంలో ఫోటోలు తీయడానికి, ఆ ఫోటో సారాంశాన్ని భాషా ప్రపంచానికి తెలపడానికి ప్రయాసలతో కూడిన శ్రమ ఉండేదని, నేడు కెమెరాలు రూపాంతరం చెంది మంచి ఉపయుక్తాలతో అందుబాటులోకి వచ్చాయన్నారు. నాడు తిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామి వైభవాలు, తిరుమల విశేషాలు ఫోటోల ద్వారా నేడు శ్రీవారి భక్తకోటికి తెలిసే అవకాశం దొరికిందన్నారు. మేయర్ డాక్టర్ ఆర్.శిరీష మాట్లాడుతూ ఫోటోగ్రఫి కళ అందరికీ వచ్చేది కాదన్నారు. బ్లాక్ అండ్ వైట్ నుండి నేడు డిజిటల్ హంగులతో ఫోటోగ్రఫీ మారిపోయిందని, ఫోటోగ్రఫీనే నమ్ముకున్న వారికి సవాళ్లుగా మారిందన్నారు. డాలర్స్ గ్రూపు అధినేత దివాకర్ రెడ్డి మాట్లాడుతూ సంఘటన సారాంశాలను ఫోటో స్పష్టం చేస్తుందన్నారు. ఆంధ్రజ్యోతి దినపత్రిక అసిస్టెంట్ ఎడిటర్ ఉమామహేశ్వరరావు మాట్లాడుతూ 19వ శతాబ్దం దశకం నుండి ఫోటో బలంగా మారిందన్నారు. వార్తాపత్రికల్లో ఫోటోలతో సహా వార్తలను



ఎమ్మెల్యే ఆరణికి జ్ఞాపికను అందిస్తున్న ఫోటోగ్రాఫర్లు

ప్రచురించడం జరిగిందన్నారు. ఫోటోగ్రాఫర్ల దృష్టి కోణాలు అందరికీ రావని, నైపుణ్యతతో కూడిన వీక్షణ వారికి సొంతం అన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన ఫోటో ప్రదర్శనను అతిధులు తిలకించి ప్రశంసలు అందించారు. అతిధులకు సత్కరించిన ఫోటో జర్నలిస్టులు జ్ఞాపికలను అందించారు. కార్యక్రమంలో ఫోటో జర్నలిస్టు అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు గిరిబాబు, జిల్లా అధ్యక్షులు రాధాకృష్ణ, కార్యదర్శి లావణ్య కుమార్, కోశాధికారి శివయ్య, ఏపీడబ్ల్యూజే జిల్లా అధ్యక్షులు ప్రసాద్, ఫోటోగ్రాఫర్లు గోపాలకృష్ణ, పూర్ణచంద్ర, మాధవ, శ్రీనివాసులు, మోహనకృష్ణ, పీటర్, ప్రసాద్, హరిబాబు, ప్రవీణ్ పాల్గొన్నారు.

అంధులు, వృద్ధులకు అన్నదానం

ప్రజాశక్తి-తిరుపతి సిటీ: అంతర్జాతీయ ఫోటోగ్రఫీ దినోత్సవ సందర్భంగా తిరుపతి ఫోటోగ్రాఫర్ అండ్ వీడియో గ్రాఫర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అనాధులకు, అంధులకు, వృద్ధులకు సోమవారం అన్నదానం చేపట్టారు. తిరుచానూరులోని నవజీవన అనాధ, అంధుల ఆశ్రమంలో జరిగిన కార్యక్రమంలో అసోసియేషన్ అధ్యక్షులు రాంబాబు మాట్లాడుతూ ప్రతి ఏడాది కెమెరా సృష్టికర్త లూయిస్ డాగ్రే జన్మదిన సందర్భంగా అంతర్జాతీయ ఫోటోగ్రఫీ డే జరుపుకోవడం ఆనవాయితీ అన్నారు. ఈ ఏడాది అంధులు, అనాదుల మధ్య జరుపుకోవడం సంతోషంగా ఉందన్నారు. అనంతరం కేక్ కట్ చేసి అందరికి పంచిపెట్టారు. కార్యక్రమంలో ఆ సంఘం నాయకులు అది శేషయ్య, పురుషోత్తం నాయుడు, గురుమూర్తి, ప్రవీణ్ కుమార్, జేజే శంకర్, నాగేంద్ర కుమార్, మధుసూదన్ రెడ్డి, ప్రతాప్, తులసి, శంకర్, మహేష్ కుమార్ పాల్గొన్నారు.



పుత్తూరు టౌన్: ఒక్క ఫోటో ఎన్నో జ్ఞాపకాలను పంచుతుందని పుత్తూరు ఫోటోగ్రాఫర్ అసోసియేషన్ యూనియన్ నాయకులు అన్నారు. ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవాన్ని పురస్కరించుకొని సోమవారం పుత్తూరులో కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలుపుకున్నారు. కార్యక్రమంలో మురళి, జ్యోతి రవికుమార్, ఆనంద్, గోపి, భూపతి, తిర్నాకర్సు తదితరులు పాల్గొన్నారు.

బరితెగిస్తున్న గంజాయి బ్యాచ్

- నిషా మైకంలో కత్తులతో దాడులు

ప్రజాశక్తి-వరదయ్యపాలెం: యూత్‌నే టార్గెట్‌గా అక్రమార్కులు మండలంలో గంజాయి ప్యాకెట్లు సరఫరా చేస్తున్నారు, దీంతో గంజాయి మత్తులో తేలుతున్న గంజాయి బ్యాచ్ ఆగడాలు రోజు రోజుకి శృతిమించుతున్నాయి. మత్తులో గత కొన్ని నెలలుగా వీర విహారం చేస్తున్నారు. స్థానికులతో గొడవలు పడుతున్నారు. ఎదురు ప్రశ్నిస్తున్న వారిపై దాడులకు పాల్పడుతున్నారు. తాజాగా వరదయ్యపాలెం మండల కేంద్రంలోని ఇందిరానగర్ గ్రామంలో శ్రీను అనే యువకుడుపై గంజాయి మత్తులో ఉన్న మరో యువకుడు కత్తితో దాడి చేసి గాయపరిచాడు. అడ్డుకుపోయిన మరో యువకుడుపై సైతం కత్తితో దాడికి తెగబడ్డాడు దీంతో కళ్ళు, చేయి, తలపై బలమైన గాయాలైనట్లు బాధితులు చెబుతున్నారు. గంజాయి క్రయవిక్రయాల్లో తలెత్తిన వివాదమే ఈ ఘర్షణకు కారణంగా చర్చ నడుస్తుంది. గంజాయి మత్తులో ఈ బ్యాచ్ రోడ్డుపై నానా హంగామా



సృష్టిస్తున్నారని, అర్ధరాత్రి స్థానికులను భయాందోళనలకు గురి చేస్తున్నరాని, ఇదేంటని ప్రశ్నిస్తే దాడులకు తెగబడుతున్నారని పలువురు ఆరోపిస్తున్నారు. ప్రశాంతతకు పేరుగాంచిన వరదయ్యపాలెం మండలంలో చాప కింద నీరుల ప్రవహిస్తున్న గంజాయి జరగబోయే దారుణాలను ముందుగానే హెచ్చరిస్తున్న పోలీసుల వల్లమాలిన నిర్లక్ష్యం పెను ప్రమాదాలకు దారి తీస్తుంది. రెగ్యులర్ ఎస్ఐ లేకపోవడం ఇటువంటి సమస్యలపై పోలీస్ శాఖ ప్రత్యేకమైన దృష్టి సారించకపోవడంతో రాష్ట్ర సరిహద్దు ప్రాంతాలలో గంజాయి అంచలంచలుగా విస్తరిస్తోంది. దీన్ని ఇలాగే వదిలేస్తే స్థానికంగా ఉన్న యువత ఈ మాయలో పడి జీవితాలను నాశనం చేసుకునే పరిస్థితి తొందరలోనే ఉందని స్థానికులంటున్నారు. ఇప్పటికైనా జిల్లా ఉన్నతాధికారులు స్పందించి సరిహద్దు ప్రాంతమైన వరదయ్యపాలెంపై ప్రత్యేక దృష్టి సారించాలని స్థానికులు కోరుతున్నారు.

గత ప్రభుత్వ అక్రమాలపై చర్యలు తీసుకోవాలి

- కలెక్టర్‌కు సిపిఐ వినతి

ప్రజాశక్తి-తిరుపతి సిటీ: రాష్ట్రంలో గత వైసిపి ప్రభుత్వంలో జరిగిన భూ దందాలు అక్రమాలుపై సమగ్ర విచారణ చేసి తగు చర్యలు తీసుకోవాల్సిందిగా సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఏ.రామానాయుడు సిపిఐ జిల్లా కార్యదర్శి పి.మురళి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం కలెక్టర్ కార్యాలయంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక సందర్భంగా భూ దందాలు అక్రమాలుపై విచారణ చేయాలని సబ్ కలెక్టర్ దేవేందర్ రెడ్డికి సిపిఐ బృందం వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో అనేక భూతంధాలు భూ ఆక్రమణలు దౌర్జన్యాలు జరిగిన వాటిని దృష్టిలో ఉంచుకొని తిరుపతి జిల్లాలో కూడా అనేక భూతంతాలు అక్రమాలు చోటు చేసుకున్నాయని వీటన్నింటిపై రెవెన్యూ అధికారులు తక్షణమే స్పందించి విచారణ చేసి భూ దందాలకు పాల్పడ్డ వారిపై తగు చర్యలు తీసుకొని భూ బాధితులకు న్యాయం చేయవలసిందిగా డిమాండ్ చేశారు. కార్యక్రమంలో చిన్నం పెంచలయ్య, రాధాకృష్ణ, విశ్వనాథ్, నదియా, పద్మనాభరెడ్డి, రామకృష్ణ, నాగరాజు, రమేష్, అల్లాబక్షు, ప్రమీల పాల్గొన్నారు.

కులం పేరుతో దూషించిన ఏఎన్ఎంపై చర్యలు తీసుకోవాలి



- ఆశా వర్కర్ల డిమాండ్

ప్రజాశక్తి-తిరుపతి డెస్క్: ఆశా వర్కర్లను కులం పేరుతో దూషించి వేధించిన ఏఎన్ఎం భార్గవిని తొలగించి చర్యలు తీసుకోవాలని ఆశావర్కర్లు డిమాండ్ చేశారు. సోమవారం సిఐటియు ఆధ్వర్య ంలో నాగలాపురం ప్రభుత్వ ఆసుపత్రి వద్ద ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు ఎం.రమేష్ మాట్లాడుతూ ఏఎన్ఎంగా పనిచేస్తున్న భార్గవి సుదీర్ఘంగా సమస్యలను సృష్టిస్తూ ఆశ వర్కర్లను వేధిస్తూ, కులం పేరుతో దుర్భాషలాడుతూ చాలా ఇబ్బందిగా ప్రవర్తించే వ్యక్తిగా పేరుగాంచారన్నారు. తక్షణమే ఆమెపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ వైద్యాధికారికి వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో డివిజన్ కమిటీ సభ్యులు నాగరాజు, మండల కార్యదర్శి ఆర్.మురుగేష్, యువజన సంఘం నాయకులు మురళి, తదితరులు పాల్గొన్నారు.

'అర్హులకు న్యాయం చేయాలి'

ప్రజాశక్తి-కోట: భూ ఆక్రమిత దారులపై చర్యలు చేపట్టి అర్హులకు న్యాయం చేయాలని టిడిపి నాయకులు మురళి, చెంగల్ రావు తహశీల్దార్ జయరావును కోరారు. సోమవారం తహశీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్‌ని మర్యాద పూర్వకంగా కలిసి నాయకులు భూ సమస్యలపై విన్నవించారు. మండలంలోని కొత్తపట్నం పంచాయతీలో 21వ తేదీన నిర్వహించనున్న గ్రామసభలో అనర్హులను తొలగించి అర్హులైన వారికి న్యాయం చేయాలని కోరారు.

సాయినగర్ పాఠశాల పరిశీలన



ప్రజాశక్తి-కోట: మండలంలోని తిన్నెలపూడి పరిధిలోని సాయి నగర్ గిరిజన కాలనీ వద్దకు జిల్లా సమగ్ర శిక్ష కార్యాలయం నుంచి సోమవారం పలువురు అధికారులు వాచ్చారు. పాఠశాల నిర్వహణ, స్థితిగతులు అక్కడి పరిస్థితులను పరిశీలించారు. గిరిజనులతో మాట్లాడారు. వారి పిల్లలను పాఠశాలకు పంపించాలని కోరారు. జిల్లా కార్యాలయం నుంచి ఏఎంఓ శివశంకర్, ఏఎల్ఎస్ కోఆర్డినేటర్స్ శ్రీధర్, ఎంఈవో దారా మస్తానయ్య, సిఆర్‌పి సుబ్రహ్మణ్యం పాల్గొన్నారు.

తహశీల్దార్‌కు సత్కారం

ప్రజాశక్తి-కోట: నూతనంగా బాధ్యతలు చేపట్టిన మండల తహశీల్దార్ కటారి జయజయ రావును సోమవారం జిల్లా తెలుగు మహిళా ఉపాధ్యక్షురాలు గండవరం సుష్మా రెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. సోమవారం తహశీల్దార్ కార్యాలయంలో కలిసి దుశ్శాలువతో సత్కరించారు. అనంతరం పలు విషయాలపై చర్చించారు. టిడిపి మండల పార్టీ ఉపాధ్యక్షులు మర్రి అనిల్ పాల్గొన్నారు.

స్కూల్ కాంప్లెక్స్ ట్రైనింగ్ సెంటర్ల సందర్శన

ప్రజాశక్తి-పలమనేరు: పలమనేరు మండలంలో ఆదివారం ప్రారంభమైన స్కూలు కాంప్లెక్స్ ట్రైనింగ్ సెంటర్ లో భాగంగా రెండవ రోజు సోమవారం పట్టణంలోని స్థానిక గవర్నమెంట్ పాఠశా లలో జరుగుతున్న కాంప్లెక్స్ ట్రైనింగ్ కు డిప్యూటి విద్యాశాఖ అధికారి చంద్రశేఖర్ సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ శిక్షణ వృత్తి నైపుణ్యాలను, బోధనను మెరుగు పరుచుకోవడానికి, వాటి అనుభవాలను పంచుకోవడానికి ఈ ట్రైనింగ్ ఉపాధ్యాయులకు ఎంతగానో ఉపయోగపడతాయని సూచించారు . ఈ కార్యక్రమంలో పాటు మండల విద్యాశాఖ అధికారులు పి. లీల రాణి , బాలసుందరం , నారోత్తమ రెడ్డి, ప్రధానోపాధ్యాయులు ఈశ్వర్ ప్రసాద్ పాల్గొన్నారు.

ఉత్తమ విద్యార్థినులకు చేయూత



ప్రజాశక్తి - గంగాధరనెల్లూరు: టెన్త్‌లో ఉత్తమ మార్కులు సాధించే తూగుండ్రం విద్యార్థులకు ప్రతి సంవత్సరం తోడ్పాటు అందిస్తానని సెల్ కాన్ కంపెనీ ఎండీ గురుస్వామి నాయుడు అన్నారు. సెల్ కాన్ మొబైల్ కంపెనీ ఎండీ విద్యాభ్యాసం చేసిన గంగాధరనెల్లూరు మండలం తూగుండ్రం హైస్కూల్లో సోమవారం 2023-24 సంవత్సరంలో టెన్త్‌లో ఉత్తమ మార్కులు సాధించిన ముగ్గురు విద్యార్థినులకు సెల్ కాన్ ఎండీ సతీమణి హేమావతి, జిల్లా టిడిపి కార్యనిర్వాహక కార్యదర్శి కృష్ణమనాయుడు, చిత్తూరు బాలాజీ మొబైల్స్ యాజమాని వెంకటేష్ నాయుడులతో కలిసి లక్ష్మీసుధకు ప్రథమ బహుమతి రూ.25 వేలు, తేజశ్వినికి ద్వితీయ బహుమతి రూ. 15వేలు, తృతీయ బహుమతి రూ.10వేలు నగదు బహుమతులను అందించారు. ఈ కార్యక్రమంలో ఇన్‌ఛార్జి హెచ్ఎం రాజేంద్ర నాయుడు, ఎన్ఆర్‌పేట హైస్కూ లు హెచ్ఎం రమేష్, స్కూల్ కమిటీ ఛైర్మన్ సుధా కర్ శెట్టి, నేతలు నియాజ్ అలీ, నీరజాక్షులు రెడ్డి, జీవరత్నం, శాంతకుమార్, కండ్రిగ శంకర్, సంపత్, రాఘవేంద్ర , దాసరపల్లె శంకర్, శివనాయుడు, పలువురు టీచర్లు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

అత్యుత్తమ సేవలకు అవార్డు

ప్రజాశక్తి -గుడిపల్లి: గుడిపల్లి మండలంలోని యామగానపల్లి గ్రామ పంచాయతీ సెక్రటరీ శివ శంకర్‌కు పంచాయతీ రాజ్ అత్యుత్తమ సేవా ప్రశంసా పత్రాన్ని జిల్లా పంచాయతీ అధికారి లక్ష్మి అందించారు. ఈ సందర్భంగా సెక్రటరీ మాట్లాడుతూ.. 2024 సంవత్సరంలో ఈ ప్రశంసా పత్రాన్ని అందుకోవడం చాలా ఆనందంగా ఉందని, ప్రజల కోసం అహర్నిశలు పనిచేస్తానని, గ్రామాల్లో ఎలాంటి సమస్య ఉన్నా వెంటనే తనకు తెలపాలని



ఆయన ఈ సందర్భంగా పేర్కొన్నారు.

ముగిసిన సంస్కృత వారోత్సవాలు

ప్రజాశక్తి-క్యాంపస్: జాతీయ సంస్కృత విశ్వవిద్యాలయంలో సంస్కృత సప్తాహ మహోత్సవాలు చెలికాని అన్నారావు భవనంలో ఘనంగా ముగిశాయి. ముఖ్య అతిథులుగా ఎస్వీ వేద విశ్వవిద్యాలయం ఉపకులపతి ప్రొఫెసర్ రాణి సదాశివమూర్తి విచ్చేసి, వీసీ ప్రొ. జియస్ఆర్ కృష్ణమూర్తితో కలిసి జ్యోతి ప్రజ్వాలనం చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. రాణీ సదాశివ మూర్తి మాట్లాడుతూ సంస్కృత భాష ప్రచారం కొరకు, భారతీయ సంస్కృతి అభ్యున్నతి కొరకు భారత ప్రభుత్వ ఆదేశం మేరకు శ్రావణ పూర్ణిమ రోజు సంస్కృత దినోత్సవాన్ని నిర్వహిస్తారన్నారు. ప్రతి ఒక్కరు కూడా సంస్కృత భాష అభివృద్ధికి, భారతీయ సంస్కృతి సంరక్షణకు తోడ్పడుతూ ముందుకు కొనసాగాలని సూచించారు. వీసీ ప్రొఫెసర్ జీఎస్ఆర్ కృష్ణమూర్తి మాట్లాడుతూ విశ్వవిద్యాలయం ద్వారా సంస్కృత భాష అభ్యున్నతి కొరకు, సంస్కృత భాషాను



సామాన్య ప్రజానీకానికి చేరవేయడం కొరకు ఎన్నో కార్యక్రమాలు చేపడుతున్నామని వివరించారు. సంస్కృత సప్తాహాన్ని మహోత్సవాన్ని పురస్కరించుకుని నిర్వహించిన వివిధ పోటీల్లో విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు. కార్యక్రమంలో డీన్ రజనీకాంత్ శుక్ల, డాక్టర్ సిహెచ్ నాగరాజు, డాక్టర్ ఉదయన హెగ్డే, డాక్టర్ భరత్ భూషణ రథ్ తదితరులు పాల్గొన్నారు.

అంధకారంలో విందూరు ఎస్టీ కాలని

- పట్టించుకోని అధికారులు - కాలనీ వాసుల ధర్నా

ప్రజాశక్తి-గూడూరు టౌన్: గూడూరు రూరల్ మండల పరిధిలోని విందూరు ఎస్టీ కాలనిలో అంధకారంలోనే ఉండాల్సి వస్తోందని, అధికారులు తమ గోడు పట్టించుకోవడం లేదని ఆ కాలనీ వాసులు సోమవారం గూడూరు ఆర్‌డీవో కార్యాలయం ఎదటు ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా గూడూరు సిపిఎం సెంట్రల్ శాఖ కార్యదర్శి జోగి శివకుమార్ మాట్లాడుతూ రూరల్ మండలంలోని విందురూ ఎస్టీ కాలనీలో 150కుటుంబాలు పదేళ్ల నుంచి జీవిస్తున్నారన్నారు. ఆ కాలనీలో కరెంటు స్తంభాలు ఒక్కొక్క స్తంభానికి మధ్య 300మీటర్లు దూరంలో ఉన్నట్లు చెప్పారు. కరెంటు మీటర్ ఏర్పాటు చేయాలనుకున్నా స్తంభాలు అందుబాటులో లేకపోవడంతో అక్కడ నివసించే ప్రజలు నానా ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. అధికారులు



వెంటనే స్పందించి కరెంటు స్తంభాలు ఏర్పాటు చేసి వారిని చీకటి, విష సర్పాల నుంచి విముక్తి కలిగించాలని డిమాండ్ చేశారు. అనంతరం గూడూరు ఆర్డీవో ఏవోకి వినతి పత్రం అందించారు. కార్యక్రమంలో కాలనీ వాసులు వెంకటయ్య, రమణమ్మ, శీను, సుబ్రహ్మణ్యం, రాజ్యలక్ష్మి, నారాయణ, సిఐటియు జిల్లా కమిటి సభ్యులు శ్రీనివాసులు, రమణయ్య పుట్టా శంకరయ్య, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

విశ్వవిద్యాలయాభివృద్ధికి కృషి

ద్రావిడ విశ్వవిద్యాలయ పబ్లిక్ రిలేషన్ ఆఫీసర్, డిస్టన్స్ ఎడ్యుకేషన్ డైరెక్టర్ ఉద్ఘాటన

ప్రజాశక్తి- కుప్పం టౌన్ : ద్రావిడ విశ్వవిద్యాలయ అభివృద్ధికి కృషి చేస్తామని విశ్వవిద్యాలయ నూతన పబ్లిక్ రిలేషన్ ఆఫీసర్, డిస్టన్స్ ఎడ్యుకేషన్ డైరెక్టర్ లు తెలిపారు. సోమవారం విశ్వవిద్యాలయ పబ్లిక్ రిలేషన్ ఆఫీసర్‌గా డాక్టర్ గణేష్ మూర్తి, డిస్టన్స్ ఎడ్యుకేషన్ డైరెక్టర్‌గా డాక్టర్ అక్యూటర్ బాబు బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తమకు నూతన బాధ్యతలు అప్పగించిన ఉపాధ్యక్షులు ప్రొఫెసర్ దొరస్వామి, రిజిస్ట్రార్ ప్రొఫెసర్ కిరణ్ కుమార్ లకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా విశ్వవిద్యాలయ బోధన, బోధనేతర సిబ్బంది, పరిశోధక విద్యార్థులు అభినందనలు తెలిపారు.

ఆంజనేయ విగ్రహ ప్రతిష్టాపనలో మాజీ మంత్రి

ప్రజా శక్తి -సదుం : జోగివారిపల్లి గ్రామ పంచాయతీ, బత్తల వారిపల్లి లో సోమవారం ఆంజనేయ విగ్రహ ప్రతిష్ట నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మాజీ మంత్రి, ప్రస్తుత పుంగనూరు నియోజకవర్గ శాసన సభ్యుడు పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి హాజరయ్యారు. అనంతరం మార్థువారిపల్లి లో బాబు రెడ్డి ని, విశ్రాంత ఉపాధ్యాయుడు రమణా రెడ్డి ని, అభిమానులను, కలిసి, వైసిపి నాయకులను పేరు పేరునా పలకరించారు. ఈ కార్యక్రమంలో జెడ్‌పిటిసి సోమశేఖర్ రెడ్డి, పెద్దిరెడ్డి వేణుగోపాల్ రెడ్డి, వైస్ ఎంపీపీ ధనుంజయ రెడ్డి, జే సి ఎస్ ఇన్చార్జి ప్రకాష్ రెడ్డి, సర్పంచ్ అనిత కుమారి, కువైట్ హరినాథ్ రెడ్డి తదితర నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

శ్రీకాళహస్తి ప్రజలకు ఎఫ్-3 సేవలు

- హైప్స్-వీ మాల్ అధినేత పెరుమాళ్ రెడ్డి

ప్రజాశక్తి-శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తి ప్రాంత ప్రజలకు హైప్స్-వీ మాల్ ద్వారా ఫన్, ఫుడ్, ఫ్యాషన్(ఎఫ్-3) సేవలు అందించనున్నట్లు ప్రముఖ హైప్స్-వీ మాల్ అధినేత పుదుకుడి పెరుమాళ్ రెడ్డి తెలిపారు. సిటీ కల్చర్‌ను తలదన్నేలా హైప్స్-వీ సేవలు సామాన్యులకు అందుబాటులోకి తెస్తున్నట్లు చెప్పారు. స్థానిక హైప్స్-వీ మాల్‌లో సోమవారం సాయంత్రం మీడియా సమావేశం నిర్వహించి మాట్లాడారు. పేద, మధ్య, ధనిక తరగతి అంతరాలను తగ్గించాలన్న ఏకైక లక్ష్యంతో హైప్స్-వీ మాల్‌ను ఆధ్యాత్మిక క్షేత్రం శ్రీకాళహస్తిలో స్థాపించినట్లు తెలిపారు. మొదట ఫ్యాషన్ రంగంలో అడుగుపెట్టిన తాము అనతి కాలంలోనే శ్రీకాళహస్తి ప్రజల ఆదరణ పొంది తాజాగా ఫన్ అండ్ ఫుడ్ రంగంలోకి అడుగుపెడుతున్నామని చెప్పారు. ఇందులో భాగంగా ఈ నెల 22వ తేదీ ఉదయం 11గంటలకు 'హాట్ స్పాట్' ఫ్యామిలీ రెస్టారెంట్‌ను ప్రారంభిస్తున్నట్లు వివరించారు. అదే కాకుండా చిన్నారుల మానసికోల్లాసం కోసం గేమింగ్ అండ్ ఎంటర్టైన్మెంట్ జోన్‌ను కూడా ప్రారంభిస్తున్నామని అన్నారు. హాట్ స్పాట్ రెస్టారెంట్ ద్వారా నాణ్యమైన ఫుడ్‌ను అతి సామాన్యులకు సైతం కుటుంబాలతో కలిసి వచ్చి ఆనందంగా తినేలా ధరల్లో అందుబాటులో ఉంచామని అన్నారు. స్విగ్గీ, జోమాటో లాంటి



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న పెరుమాళ్ రెడ్డి

సంస్థలతో ఆన్లైన్ డెలివరీ కూడా చేయనున్నట్లు తెలిపారు. త్వరలోనే హోం డెలివరీ సౌకర్యాన్ని కూడా అందుబాటులో ఉంచుతామని స్పష్టం చేశారు. హాట్ స్పాట్ రెస్టారెంట్లో వెజ్ అండ్ నాన్ వెజ్, చైనీస్ రకాలు అందుబాటులో ఉంటాయని తెలిపారు. ఇక్కడే కాఫీ డే, కూల్ హోమ్ కూడా ఉంటుందన్నారు. అదేవిధంగా హైప్స్-వీ మాల్‌లో వివిధ రకాల ఫంక్షన్లు, బర్తడే పార్టీలు, కార్పొరేట్ సమావేశాలు నిర్వహించుకునేలా కన్వెన్షన్ రూములు కూడా అందుబాటులో ఉన్నాయని చెప్పారు. అవసరమైన వారికి బర్త్ డే కేకులు కూడా తయారుచేసి ఇస్తామని చెప్పారు. త్వరలో ప్రారంభం కానున్న హాట్ స్పాట్ రెస్టారెంట్, గేమింగ్ ఎంటర్టైన్మెంట్‌కు ప్రజలే ముఖ్య అతిథులని వివరించారు. శ్రీకాళహస్తి ప్రజలు హైప్స్-వీ సేవలను సద్వినియోగం చేసుకోవాలనీ, ఆదరించాలని కోరారు. కార్యక్రమంలో హైప్స్-వీ మాల్ మేనేజింగ్ డైరెక్టర్లు హరికేష్, సంయుక్తారాణి పాల్గొన్నారు.

ఉపకర్మ ఉత్సవం

ప్రజాశక్తి-క్యాంపస్: జాతీయ సంస్కృత విశ్వవిద్యాలయంలో శ్రావణ పూర్ణిమను పురస్కరించుకుని వేదభాష్యం విభాగం ఆధ్వర్యంలో ఉపకర్మ ఉత్సవాన్ని విశ్వవిద్యాలయ గురుకులం నైమిశారణ్యంలో నిర్వహించారు. ముఖ్య అతిథులుగా వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ జీఎస్ఆర్ కృష్ణమూర్తి విచ్చేసి నైమిశారణ్య మండపంలో జరిగిన యాగ కార్యక్రమానికి అధ్వర్యులుగా వ్యవహరించి అనుష్టానం చేశారు. శ్రావణ పూర్ణిమ గొప్పతనాన్ని, తద్వారా మనం చేయాల్సిన కర్తవ్యాలను విద్యార్థులనుద్దేశించి బోధించారు. కార్యక్రమంలో వేదభాష్య విభాగం అధ్యక్షులు డాక్టర్ నిరంజన్ మిశ్రా, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

మెడికల్ క్యాంపును సద్వినియోగం చేసుకోవాలి: సిడిసి డీన్ ఆచార్య చంద్రాయుడు

ప్రజాశక్తి-క్యాంపస్: ఎస్వీయు సిబ్బంది ఉచిత మెడికల్ సర్వీస్‌లను సద్వినియోగం చేసుకోవాలని సిడిసి డీన్ ఆచార్య చంద్రాయుడు పిలుపునిచ్చారు. ఎస్వీయూలోని డిపార్ట్మెంట్ ఆఫ్ పాపులేషన్ స్టడీస్ అండ్ సోషల్ వర్క్, మహిళా అధ్యయన కేంద్రం ఆధ్వర్యంలో రోటరీ క్లబ్, టాటా క్యాన్సర్ హాస్పిటల్‌ల సౌజన్యంతో సోమవారం క్యాన్సర్‌పై అవగాహన సదస్సు, ఉచిత స్క్రీనింగ్ టెస్ట్‌లను నిర్వహించారు. ముఖ్య అతిథిగా విచ్చేసిన చంద్రాయుడు మాట్లాడుతూ ఈ విభాగంలో క్యాన్సర్‌పై టెస్టులు చేయడం చాలా సుభ పరిణామం అని యూనివర్సిటీలో ఉన్న ప్రతి ఒక్క స్టాఫ్ టెస్ట్ చేసుకోవాలని, ఇలాంటి



కార్యక్రమాలు మరెన్నో నిర్వహించాలని సూచించారు. ఆచార్య చంద్రశేఖరయ్య మాట్లాడుతూ ఈ పరీక్షలు అందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. రోటరీ క్లబ్ ప్రెసిడెంట్ సోము రవికుమార్, స్వీకార్ ప్రోగ్రాం మేనేజర్ పివి హేమంత్ కుమార్ మాట్లాడుతూ క్యాన్సర్‌పై అవగాహన లేకపోవడం, సామాజిక అపోహాలు, ఆర్థిక పరిస్థితులు, రొమ్ము క్యాన్సర్ ప్రాబల్యాన్ని ప్రభావితం చేసే వివిధ కారణాలను వివరించారు. కార్యక్రమంలో రోటరీ క్లబ్ సిబ్బంది ఆచార్య రెడ్డప్ప రెడ్డి, రామ్మోహన్ రెడ్డి, రాజేష్ కుమార్, మార్కండేయ రెడ్డి, డాక్టర్ భారతి, జనాభా విద్య విభాగం లెక్చరర్ డాక్టర్ టీ.శంకరయ్య, అకాడమిక్ కన్సల్టెంట్స్ సునీల్ కుమార్, రేనా, కోదండరామిరెడ్డి, శివప్ప, పార్థసారథి తదితరులు పాల్గొన్నారు.